SET - II VIII-01T(A)

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017
## ప్రథమ భాష - తెలుగు
### పార్టు - ఎ & బి

తరగతి : 8వ ] (గరిష్ఠ.మార్కులు:80) [సమయం : 2.45 ని॥

---

విద్యార్థులకు సూచనలు :-
1) విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2) విద్యార్థి పార్టు - ఎ కి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో రాయాలి.
3) పార్టు - బి కి సంబంధించిన జవాబులు అదే సమాధాన పత్రంలోనే రాసి, పార్టు - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.
4) పార్టు - బి కి సంబంధించిన జవాబులు, విభాగం - ఎ సమాధాన పత్రంలో రాసినట్లయితే మార్కులు ఇవ్వబడవు.

---

మార్కులు : 60 ] **పార్టు - ఎ**

I. **అవగాహన - ప్రతిస్పందన** ః- (24 మార్కులు)

ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పూరించి, భావాన్ని వ్రాయండి. 1 x 8 = 8

1) అమిత పరాక్రమంబును ................................................

..........................................................................................

..........................................................................................

................................ నవ్విహగేంద్రుడు సంతసంబునన్ !

(లేదా)

2) భూషలు గావు మర్త్యులకు ............................................

..........................................................................................

..........................................................................................

.............................................................................. నన్నియున్.

ఈ క్రింది పరిచిత గద్యం చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

అక్కడకు వెళితే మనము ఎన్నో కోణాల సమేతంగా భారత సాయుధ బలాలను సింహాళంపై దండయాత్రకు చేరవేసిన భారతీయ నౌకాదళాన్ని చూడవచ్చు.వీరశివాజీ

www.gsrmaths.in

[ Turn Over

రాజ్యానికై మహా సాగరాలను వెళ్ళాడన్న భారతీయ వణిక్కులను చూడవచ్చు.పర్యన్ రాయబారులకు దర్శనమిస్తున్న మహీపాలకులను చూడవచ్చు. అన్నింటినీ మించి గౌతమబుద్ధుని కారుణ్య సందేశం కేవలం మానవుని వికాసానికే కాక పశుపక్ష్యాదుల జీవితాన్ని సయితం ఎంత పునీతం చేసిందో, తేజోవంతం చేసిందో చూడవచ్చు. అందువల్ల అజంతా యాత్రా స్థలం కావలిసింది. చిత్రకారులేకాదు. భారతీయ చరిత్రలో, విజ్ఞానంలో, సంస్కృతిలో, భవితవ్యంలో శ్రద్ధా భక్తులు గల వారందరికీ!

ప్రశ్నలు :- **4 x 1 = 4**

2. బుద్ధునికారుణ్య సందేశం ఎవరెవరిపై ప్రభావం చూపింది?
3. అజంతా చిత్రాలలో ఏ దేశపు రాయబారుల చిత్రాలను చూడవచ్చు?
4. అజంతా గుహలు ఎవరెవరికి యాత్రాస్థలం?
5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

**ఈ క్రింది అపరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

**4 x 1 = 4**

"ఎమ్.ఐ.టి" అబ్దుల్ కలాం ఆలోచనను ప్రొఫెసర్లు స్పాండర్, కె.ఎ.వి. పండలై, నరసింగరావు గార్లు తీర్చిదిద్దారు. వారి వారి నిశిత బోధన వల్ల ఎరోనాటిక్స్ పట్ల కలాంలోని జ్ఞాన తృష్ణను మేల్కొల్పారు. క్రమంగా విస్తృత పరిజ్ఞానమును కలాంగారి మనస్సు, సమీకరించుకొంది. విమాన నిర్మాణాంశాల ప్రాముఖ్యం తెలిసింది. పై ముగ్గురు ప్రొఫెసర్లు, వారి శ్రేష్ఠమైన వ్యక్తిత్వాలలో కలాంగారికి సహకరించారు.

అబ్దుల్ కలాం రెండు రోజుల్లో విమాన నిర్మాణం డిజైన్ పూర్తి చేసి శ్రీనివాస్‌గారి మెప్పును పొందారు. వీడ్కోలు సభలో ప్రొఫెసర్ స్పాండర్, కలాంగారిని తనతోపాటు కూర్చోపెట్టుకొని ఫోటో తీయించుకున్నారు.

"మన విమానాన్ని మనమే తయారుచేసుకుందాం" అనే వ్యాసాన్ని తమిళంలో రాసి అబ్దుల్ కలాంగారు బహుమతి పొందారు. కలాంగారు బెంగుళూరులోని హిందూస్థాన్ ఏరోనాటిక్‌లో ట్రైనీగా చేరి, ఇంజన్ ఓవర్ హాలింగ్‌లో పనిచేసి వీరు ఎంతో అనుభవాన్ని గడించారు. తరువాత వైమానిక దళంలో ఉద్యోగిగా చేసి ఎంతో మంచి అనుభవాన్ని గడించారు.

www.sslcmaths.in

[ Contd... 3rd

ప్రశ్నలు :- 4 x 1 = 4

6. "ఎమ్ ఐ టి" కలాంగారి ఆలోచనలను తీర్చిదిద్దిన ప్రొఫెసర్లు ఎవరు ?

7. కలాంగారి జ్ఞానతృష్ణను మేల్కొల్పిన వారు ఎవరు ?

8. కలాంగారు విమాన నిర్మాణం డిజైన్ ఎన్ని రోజుల్లో పూర్తి చేశారు ?

9. బెంగుళూరులో కలాంగారి ఏ సంస్థలో చేరి, శిక్షణను పూర్తి చేసుకున్నారు ?

**ఈ క్రింది పరిచిత గజల్ చదవండి. ప్రశ్నలకు సరియైన సమాధానాలు వ్రాయండి.**

అవని రూప పరమాణువునడిగి తెలుసుకో,
కడలి లోతు కన్నీరై కరిగి తెలుసుకో,
ఏ సిరులూ పొందని సంతృప్తి ఏమిటో
కళా సరస్వతుల కాళ్ళు కడిగి తెలుసుకో
మనస్సు అడుగులో మెదిలే మాటల నైజం,
కనుపాపల కొలనుల్లో మునిగి తెలుసుకో,
అన్నిటికీ తలవూపితే అదీ దాస్యమే,
సరుకు విలువ ప్రశ్నలతో చెరిగి తెలుసుకో,

10. అవని రూపు దేనిని అడిగితే తెలుస్తుంది?

11. దాస్యం అంటే ఏమిటి?

12. సిరుల వలన పొందని సంతృప్తి తెలుసుకోవాలంటే ఏమి చేయాలి?

13. పై గజిల్ ఆదారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

**ఈ క్రింది అపరిచిత పద్యం చదవండి. ప్రశ్నలకు సరియైన సమాధానాలు వ్రాయండి.**

కనకపు సింహాసనమున
శునకముఁగూర్చుండబెట్టి శుభలగ్నమునం
దొనరగఁ బట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ !

www.gsrmaths.in

ప్రశ్నలు :- 4 x 1 = 4

14. కనకపు సింహాసనము మీద ఎవరికి పట్టము కట్టారు ?

15. కుక్కకు రాజుగా పట్టం కట్టినా గుణం మార్చుకుంటుందా?

16. ఈ పద్యం ఏ శతకము లోనిది ?

17. ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత :- (36 మార్కులు)

**అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **2 x 2 = 4**

18. ప్రతిజ్ఞ గేయ రచయితను పరిచయం చేయండి?

19. అమ్మను జ్ఞానపీఠంగా కవి ఎందుకు వర్ణించాడు ?

**ఆ) ఈ క్రింది ప్రతి భాగంలో కనీసం ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానం వ్రాయుము.** **4 x 8 = 32**

20. సమిష్టి కుటుంబానికి, వ్యష్టి కుటుంబానికి మధ్య వ్యత్యాసాలేమిటి ? పరిణామాలెలా ఉన్నాయి ?

**(లేదా)**

సాధారణ దృష్టి, శాస్త్రదృష్టి రెండు ఒకటేనా ? కాదా ? ఎందుకు ? విశ్లేషించండి.

21. ''అమ్మకోసం'' పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో వ్రాయండి.

**(లేదా)**

మన సమాజంలోని వ్యక్తులు అందరూ హరిశ్చంద్రునిలోని అన్ని మంచి గుణాలతో ఉంటే ఈ సమాజం ఎలా ఉంటుందో ఊహించి వ్రాయండి.

22. ''గుశ్వం'' నాటకాన్ని కథగా సొంతమాటల్లో పది వాక్యాల్లో వ్రాయండి.

**(లేదా)**

పుట్టన్న దంపతుల మంచితనాన్ని వర్ణిస్తూ పది వాక్యాలు వ్రాయండి.

23. వరకట్నం లాంటి భయంకరమైన దురాచారాన్ని నిర్మూలించాలనే భావం ప్రజల్లో కలిగేటట్లు ''పోస్టర్'' తయారుచేయండి.

**(లేదా)**

ఆచార్య సి. నారాయణరెడ్డిగారు మీ పాఠశాలకు వస్తే మీరు వారి నుండి ఏం తెలుసుకోవాలనుకొంటున్నారో ప్రశ్నావళిని తయారుచేయండి.

www.gsrmaths.in

**SET - II** **VIII-01T(B)**

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017
## ప్రథమ భాష - తెలుగు
### పార్టు - బి

**తరగతి : 8 వ ]** **(మార్కులు : 20)** **[ సమయం : 30 ని॥**

| విద్యా ప్రమాణాలు | అవగాహన ప్రతిస్పందన | వ్యక్తీకరణ సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18-23 | 24-43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |
| గ్రేడు | | | | | |

**విద్యార్థి పేరు :....................................... సెక్షన్ :.................... రోలు నెం :........................**

*విద్యార్థులకు సూచనలు :-*

1. *ఇవ్వబడిన ప్రశ్నలకు తగు సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.*
2. *పార్టు - బి కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రంనందే రాసి, పార్టు - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.*

### పార్టు - బి

**III. భాషాంశాలు :- (20 మార్కులు)** **20 x 1 = 20**

24. బాగా చదివిన వారికి అభినందన తెలపాలి.

**(గీత గీసిన పదానికి అర్థం గుర్తించుము)** [ ]

అ) పొగడ్త ఆ) అగడ్త ఇ) అంజన ఈ) విషయం

25. నెయ్యి పేరుకొనుట జరిగింది. **(గీత గీసిన పదానికి అర్థం గుర్తించుము)** [ ]

అ) వాసన చూచుట ఆ) చీల్చుట ఇ) నానబెట్టుట ఈ) గడ్డకట్టుట

26. దివిపై తారలు ఉదయించాయి.

**(గీతగీసిన పదానికి సరియైన పర్యాయ పదాలు గుర్తించుము.)** [ ]

అ) చుక్కలు, నక్షత్రాలు ఆ) దినకరాలు, అరవిందాలు

ఇ) కుముదాలు, కలువలు ఈ) నిలయాలు, కిసలయాలు

www.gsrmaths.in

**[ Turn Over**

27. సింహం వడిగా వెళ్ళింది
**(గీత గీసిన పదానికి సమానార్థక పదం గుర్తించండి.)** [ ]
అ) వాయువు ఆ) వేగం ఇ) మందం ఈ) దురంతం

28. పూవు వికసించింది.
**(గీత గీసిన పదానికి ప్రకృతి పదం ఏది ?)** [ ]
అ) పూజ ఆ) పుష్పం ఇ) కుసుమం ఈ) జలం

29. ప్రజ్ఞ ఇంటికి వెళ్ళింది. **(గీతగీసిన పదానికి వికృతి పదం ఏది ?)** [ ]
అ) పగ్గె ఆ) పజ ఇ) గజ ఈ) జగ్గ

30. కృషి అవసరం **(గీతగీసిన పదానికి నానార్థాలు గుర్తించండి.)** [ ]
అ) సేద్యం, ప్రయత్నం ఆ) సేద్యం, సాగరం
ఇ) పరిశ్రమ, పరిశీలన ఈ) ప్రగతి, చైతన్యం

31. మేఘాల ఘర్షణవలన అశనిపాతం జరుగుతుంది.
**(గీతగీసిన పదానికి నానార్థపదాలను గుర్తించండి.)** [ ]
అ) నిజం, పూజ్యము ఆ) పిడుగు,వజ్రాయుధం
ఇ) మెరుపు,సౌదామిని ఈ) వాన,జల్లు

**32. దేవతలు అమృతం త్రాగారు.**
**(గీతగీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి.)**
అ) మృతి కావాలనేది ఆ) మరణము పొందింపనిది
ఇ) మరణం కానిది ఈ) మరణం చెందేది

33. చాలకున్న - ఇబ్బందులు తప్పవు
**గీత గీసిన పదం యొక్క సంధిపేరును గుర్తించండి** [ ]
అ) ఉత్వసంధి ఆ) ఇత్వసంధి
ఇ) అత్వసంధి ఈ) ఆమ్రేడితసంధి

34. శ్రీకాళహస్తీశ్వరా - **అని ధూర్జటి కవి ప్రార్థించాడు.**
**(గీత గీసిన పదం సంధి విడదీసిన పదం గుర్తించండి)** [ ]
అ) శ్రీ + కాళహస్తీశ్వరా ఆ) శ్రీకాళహస్తి + ఈశ్వరా
ఇ) శ్రీకాళహస్తి + ఏశ్వరా ఈ) శ్రీకాళ + హస్తీశ్వరా

www.gsrmaths.in

**[ Contd... 3rd**

35. చంపకమాల - **వృత్తంలోని పాదానికి అక్షరాల సంఖ్య గుర్తించండి.** [ ]

అ) 21 ఆ) 20 ఆ) 19 ఈ) 22

36. శ్రీరాముడు వినయభూషితుడు - **ఈ పదానికి విగ్రహవాక్యం గుర్తించండి.** [ ]

అ) వినయమునందు భూషితుడు
ఆ) వినయము కొరకు భూషితుడు
ఇ) వినయము చేత భూషితుడు
ఈ) వినయము యొక్క భూషితుడు

37. నఞ్ తత్పురుషకు ఉదాహరణ గుర్తించండి. [ ]

అ) కారుచీకటి ఆ) అసత్యం ఇ) కార్మికలోకం ఈ) విద్యాధికుడు

38. అల్లరి చేస్తే చదువుపైశ్రద్ధ తగ్గుతుంది.
**(ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి ?)** [ ]

అ) కర్మణివాక్యం ఆ) చేదార్థక ఇ) అప్యర్థక ఈ) భావార్థక

39. అందరు బడికి వెళ్ళాలి. **దీనికి వ్యతిరేకార్థక వాక్యం గుర్తించండి.** [ ]

అ) కొందరు బడికి వెళ్ళకపోవచ్చు
ఆ) అందరు బడికి వెళ్ళకూడదు
ఇ) అందరు బడికి వెళ్ళియుండవచ్చు
ఈ) అందరు బడికి వెళ్ళి తీరాలి

40. వీరు పొమ్మనువారు కాదు పొగబెట్టువారు.
**(ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.)** [ ]

అ) అంత్యానుప్రాస ఆ) వృత్త్యానుప్రాసము
ఇ) యమకం ఈ) లాటానుప్రాస

41. అర్థభేదం లేకపోయినా తాత్పర్య భేదం కలిగిన అలంకారం ఏది ? [ ]

అ) లాటానుప్రాస ఆ) యమకం
ఇ) వృత్త్యానుప్రాస ఈ) ఛేకానుప్రాసము

**సి) ఈ క్రింది పదాలకు సొంతవాక్య ప్రయోగం చేయండి.**

42. "పసిగట్టు" :-

43. "కనుమరుగవడం" :-

www.gsrmaths.in